

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 50,000 ఉద్యోగాలు 07


www.rajamudranews.com

అక్షర

# రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 08.07.2025 | సంపుటి : 2 | సంచిక :156 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Thuesday | 08.07.2025 | volume : 2 | Issue : 156 | Pages : 8 | Cost : 2/-






'రాజముద్ర' తెలుగు దినపత్రికలో

ప్రకటనల కోసం సంప్రదించగలరు

సెల్ : 99639 98364




## విద్యార్థులు సామాజిక బాధ్యత తీసుకోవాలి

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- అట్టహాసంగా స్నాతకోత్సవం
- 564 బంగారు పతకాలు, 387 పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం

విద్యార్థులు డిగ్రీలతో పాటు దేశాభివృద్ధికి, సమాజ అభివృద్ధికి బాధ్యతలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 23వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయానికి ఘన చరిత్ర ఉందన్నారు.



03

## జూబ్లీహిల్స్ గెలుపు కోసం కృషి చేస్తాం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

- 8 మంది కార్మికుల కడసారి చూపు కష్టమేనా?
- ఆచూకీ లేక బంధువుల ఆందోళన
- అవశేషాలను జిల్లెడపట్టి డీఎన్ఏ టెస్టుకు పంపిన అధికారులు
- నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన

04



# ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలి

- వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం
- 18.03 కోట్ల మొక్కలు నాటాలన్నదే ప్రభుత్వం లక్ష్యం
- వనమహోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు టికెట్లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమల్లోకి వస్తుందన్నారు. మహిళలకు 60సీట్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటా అని రేవంత్ భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు.

**హైదరాబాద్, జూలై 7 :** రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తెలంగాణకు పచ్చని చీరను కప్పేందుకు మనందరం కృషి చేయాలి" అని సీఎం పిలుపునిచ్చారు. వ్యవసాయ వర్సిటీలో ఆయన మొక్కలు నాటారు. బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్క నాటారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం తిలకించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 18.03 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు టికెట్లపై సీఎం రేవంత్ కీలకవ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు.

మిగతా 2 లో



03

## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి

కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



03


## ఐసెట్ ఫలితాలు వచ్చేశాయ్



## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

- పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని
- విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా ?

06



## నా వద్ద డబ్బులేదని చెప్పా..

అందులో తప్పేముంది? : కంగనా రనౌత్

06



# అబద్ధాలతో సీఎం కాలక్షేపం

- ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సీఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గ్రామాల్లో రేవంత్‌ని తిడుతున్న తిట్లు.. చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు

**హైదరాబాద్, జూలై 7 :** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకో వా ఓలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.

మిగతా 2 లో

# తెలంగాణ కేసీఆర్ జాగీరా?

- కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదు
- కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి
- మీడియాపై దాడి చేస్తే సహించం
- బీఆర్ఎస్‌కు ఛానల్‌కు చుక్కలు చూపిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్

03





## మస్క్ గాడి తప్పాడు

- మా మధ్య బంధాన్ని ముగించేస్థితికి చేరుకున్నారు
- అమెరికాలో మూడో పార్టీ విజయవంతం కాదు
- కొత్త పార్టీ ప్రకటనపై ట్రంప్ ఫైర్

06

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య మరోసారి వైరం నెలకొంది. అధ్యక్షుడు తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లును బహిరంగంగా వ్యతిరేకించిన మస్క్.. అన్నట్లుగానే కొత్త పార్టీని ప్రకటించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ టెస్లా అధినేతపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన గాడితప్పారని, పార్టీ ప్రకటన హాస్యాస్పదమని మండిపడ్డారు.

## గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి



03

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్, జూలై 7 :** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచి పోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో 60సీట్లు మహిళలకే..

(మొదటిపేజీ తరువాయి)

"ఈ ఏడాది ఆటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలను నాటాలన్న బృహత్తర కార్యక్రమాన్ని తీసుకుని ముందుకు వెళుతున్నాం. మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది. ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలి. ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్న పాఠాలు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి. అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుంది.



### అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం

అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నందునే ప్రభుత్వం అన్నింటిలోనూ వారికి ప్రాధాన్యతనిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలలు, సోలార్ విద్యుత్ రంగంలో ప్రోత్సాహం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, రాష్ట్రంలో వెయ్యి బస్సులను కొని స్వయం సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దెకు ఇచ్చారు. మహిళలు వ్యాపారాలు నిర్వహించడం ద్వారా బాగుంటుందని వారి చేతుల్లో పెట్టాం. హైటెక్ సిటీ వద్ద 3.5 ఎకరాల విలువైన స్థలంలో మహిళా సంఘాలకు కేటాయించి తద్వారా వారి ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించాం. భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు అందరూ అక్కడికి వెళ్లి పరిశీలించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారనడానికి ఇదే ఉదాహరణ.

### కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

మహిళా సంఘాల్లో చేరడానికి కనిష్ట వయసును 15 సంవత్సరాలకు తగ్గించాం. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో సభ్యులను 67 లక్షల నుంచి కోటి మందికి పెంచి వారిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. మహిళా సంఘాలకు ఈ ఏడాది 21 వేల కోట్ల రూపాయల మేరకు బ్యాంక్ లింకేజీ ఇవ్వడం జరిగింది. నాతో పాటు వేదికపైన ఉన్న వారంతా ఇంట్లో ఏ బియ్యం తింటున్నామో ఆడబిడ్డలు కూడా ఆత్మగౌరవంతో ఉండే విధంగా సన్నబియ్యం అందిస్తున్నాం. అన్ని రంగాల్లో అక్కలు, ఆడబిడ్డలు ముందుండాలి. ఆడబిడ్డలను కాపాడుకోవడమే ఇందిరమ్మ రాజ్యం ఉద్దేశం. స్థానిక సంస్థల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ రిజర్వేషన్లు కల్పించినట్టుగానే భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో మహిళలకు అసెంబ్లీ స్థానాల్లోనూ రిజర్వేషన్లు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఆడబిడ్డలు రాజ్యాన్ని నడపాలి.." అని అన్నారు.



# శ్రీశైలం వద్ద నేడు జలహారతి

**నంద్యాల, జూలై 7 :** శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎత్తి దిగువ ఉన్న నాగార్జునసాగర్ కు నీళ్లు విడుదల చేసే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం శ్రీశైలం గేట్లు- ఎత్తేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకి ఆహ్వానం పంపారు. గంగాహారతి కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి భారీఎత్తున వరదనీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా జలకళతో తొణికిసలాడుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. ఇప్పటికే 880 అడుగులకు చేరుకుంది. 215 టీఎంసీలకు గాను193 టీఎంసీలు ఉంది. దీంతో మంగళవారం అధికారికంగా గేట్లు ఎత్తేందుకు ప్రాజెక్ట్ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేయనున్నారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా గేట్లు- ఎత్తిన తర్వాత కృష్ణమ్మకు చీరసారెలు సమర్పిస్తారు. ఉదయం నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు సహా స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు హాజరు కానున్నారు.

# అబద్ధాలతో సీఎం కాలక్షేపం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్ధిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్ధిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది.

### రేవంత్ రెడ్డిని తిడుతున్న తిట్లు.. చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు.

రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రు లను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు.

### గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?

కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ? కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు కొట్టుడు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టుకోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీఆర్ తెలిపారు.



# మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలి

**: మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్:** మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని భూసమస్యలపై ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. "వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవి అంటూ అధికారులు కొర్రీలు వేస్తున్నారు. చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి జఠిలం చేయొద్దు. పేద ప్రజలు సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో అధికారులు మానవీయ కోణంలో ఆలోచించాలి. రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వీలైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి"అని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మాజీ మంత్రి జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఓయూ క్యాంపస్‌లో 10న జాబ్ మేళా

**హైదరాబాద్, జూలై 7 :** ఉస్మానియా యూనివర్సిటీ-లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మెడ్ ప్లస్ ఫార్మసీలోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్‌లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతీ యువకులకు 18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ-ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. రూ.12వేల నుండి రూ.25 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాల కోసం మరిన్ని వివరాలకు సాయి శైలేష్, హెచ్ఆర్ (ఫోన్ నెంబరు 9666662481) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ- ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా జూలై 10న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపులా?

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శలు**

**హైదరాబాద్, జూలై 7 :** పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కళాశాల నిర్మించిన విషయం వాస్తవమేనని, అయితే అందులో పది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ప్రభుత్వం చెప్పడం విస్మయం కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది పేదలు, చెరువు శిఖం భూములను పేద, మధ్య తరగతి ప్రజలు సంపాదించిందంతా పోసి ఖరీదు చేస్తే, వారి ఇండ్లను ఎందుకు కూల్చి వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ మార్క్ పాలన అని ఆయన ప్రశ్నించారు. చెరువు భూమిలో భవనాన్ని నిర్మించినందున వేరే భవనానికి కళాశాలను మార్చుకోవాలని సూచన ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు అక్బరుద్దీన్ అక్రమ భవనాన్ని కూల్చేందుకు రంగంలోకి ఎందుకు దిగడం లేదని ఆయన నిలదీశారు. అందరికీ ఒకే న్యాయం అందిస్తే అక్బరుద్దీన్‌కు చెందిన కళాశాల భవనాన్ని ఎందుకు కూల్చుడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, అనుచరులు దాదాగిరి చేసినా, చివరకు విద్యుత్తు బిల్లులు చెల్లించకపోయినా, తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే తామే రంగంలోకి దిగి కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సంస్థలపై బిఆర్ఎస్ దాడలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

**అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర**



**హైదరాబాద్, జూలై 7 :** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ-హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని

# పదవి కాపాడుకునేందుకే ఢిల్లీ పర్యటనలు

**సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి విమర్శలు**

**హైదరాబాద్, జూలై 7 :** ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడానికే తరచూ ఢిల్లీ పర్యటనకు వెళుతున్నారని బిజెపి ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇప్పటి వరకు నలభై పర్యాయాలు ఢిల్లీకి వెళ్ళారని ఆయన సోమవారం విలేకరుల సమావే శంలో అన్నారు. అధిష్టానాన్ని మచ్చిక చేసుకోవ డానికి ఢిల్లీ వెళుతున్నారు తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం కాదని ఆయన తెలిపారు. అధిష్టానాన్ని కలిసేం దుకు వెళుతున్నందున నామమాత్రంగా కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏకాణా కూడా ఇవ్వలేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యను ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణ అభివృద్ధికి ఇప్పటి వరకు కేంద్రం పన్నెండు లక్షల కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. ఏయే పథకాలకు కేంద్ర నిధులు వచ్చాయో తెలుపుతూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గతంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని ఆయన చెప్పారు. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల్లో 32 జిల్లాల రోడ్లను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించడం జరిగిందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి వివరించారు.

### చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

**జగిత్యాల, జూలై 7 :** జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమార్చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు- గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున 4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి.

# తెలంగాణ కేసీఆర్ జాగీరా?

- కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదు
- కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి
- మీడియాపై దాడి చేస్తే సహించం
- బీఆర్ఎస్‌కు ఛానల్‌కు చుక్కలు చూపిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**జగిత్యాల, జూలై 7 :** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత



కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు.

### కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడివి?

కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు.

### బీఆర్ఎస్‌కు ఛానల్‌కు చుక్కలు చూపిస్తాం

బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.



## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి

### కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలి"అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

## మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

### ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూలై 7 :** మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ఎస్‌హెచ్‌జీలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## విద్యార్థులు సామాజిక బాధ్యత తీసుకోవాలి

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- అట్టహాసంగా స్నాతకోత్సవం
- 564 బంగారు పతకాలు, 387 పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం




**వరంగల్ :** విద్యార్థులు డిగ్రీలతో పాటు దేశాభివృద్ధికి, సమాజ అభివృద్ధికి బాధ్యతలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం విశ్వవిద్యా లయంలోని ఆడిటోరియంలో ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 23వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయానికి ఘన చరిత్ర ఉందన్నారు. విశ్వవిద్యాలయం ఏర్పడి 50ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో విద్యార్థులు డిగ్రీలు తీసుకోవడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. 672 ఎకరాలలో 23 విభాగాలు, ఏడు కళాశాలలు, 500 అనుబంధ కళాశాలలతో ఉత్తర తెలంగాణలో మంచి పేరున్న విశ్వవిద్యాలయం అన్నారు. ఇక్కడ విద్య అభ్యసించిన వారు సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

### 564 బంగారు పతకాలు

యూనివర్సిటీలో విద్యార్థులకు 564 బంగారు పతకాలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. అలాగే 387 పీహెచ్‌డీ పట్టాలను అందజేశారు. కార్యక్రమానికి మరో అతిథిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కేయూ పాలకమండలి సభ్యులు, పూర్వ ఉపకులపతులు, వివిధ విభాగల డీన్లు, పరీక్షల విభాగం అధికారులు, పాలు విభాగాల కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

### కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి



**హైదరాబాద్:** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమా గంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశు సంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అని అన్నారు. అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.

## ప్రేమ వ్యవహారం.. యువతి మృతి..

### మృత్యువుతో పోరాడుతున్న యువకుడు

**పటాన్‌చెరు అర్బన్:** ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడ లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## వాళ్ల వద్ద అన్ని అస్త్రాలు అయిపోయాయి

- తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు
- అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం
- కేటీఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, జూలై 7 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్ని స్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రె డ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రె స్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.




## తెలంగాణ ఐసెట్ ఫలితాలు వచ్చేశాయ్

### రిజల్ట్స్ కోసం క్లిక్ చేయండి

**హైదరాబాద్:** తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

### పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్, జూలై 7 :** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్, పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## నీ కొడుకు అయితే ఇలాగే చేసే వాడివా?

### భగవంతుడిని ప్రశ్నిస్తూ యువకుడి సూసైడ్ నోట్



**సిరిసిల్ల, జూలై 7 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు తాను చెబుతు న్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.




## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టులో ముగిసిన వాదనలు

### తీర్పు రిజర్వ్

**హైదరాబాద్:** తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వర రావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపికైన కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

## జూబ్లీహిల్స్ గెలుపు కోసం కృషి చేస్తాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్, జూలై 7 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజ పా తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచం దర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఅ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థాని క సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థా యి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామ ని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసిక ట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

## సంపాదకీయం

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?



మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది. ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతు న్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ద చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకం టే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్స వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు.

ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు– పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు–, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు.

ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

- 8 మంది కార్మికుల కడసారి చూపు కష్టమేనా?
- ఆచూకీ లేక బంధువుల ఆందోళన
- అవశేషాలను జల్లెడపట్టి డీఎన్ఏ టెస్టుకు పంపిన అధికారులు
- నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన



**సంగారెడ్డి, జూలై 7 :** పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ– ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు– ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

- రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి
- డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు



**లక్నో, జూలై 7 :** ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ – గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి. ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# అటవీ సంపదను పునరుద్ధరణ

- ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి
- అప్పుడే లక్ష్యం చేరుకోగలం



**నిజామాబాద్, జూలై 7 :** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్కడ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడా నికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తు న్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసేలా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటు న్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

# బ్యాంక్‌ను ముంచెత్తిన వరద..

## బంగారం, డబ్బు ఏమయ్యాయో..?



**హిమాచల్‌ప్రదేశ్ :** బంగారం, డబ్బు, ఆస్తిపాస్తుల దస్త్రాలు బ్యాంకుల్లో ఉంచి నిశ్చింతగా ఉంటారు ప్రజలు. కానీ హిమాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ఆ ఆశలు గల్లంతయ్యాయి. బ్యాంక్‌లోకి వరదనీరు ముంచెత్తడంతో తమ సొమ్ము ఏమైందోనని డిపాజిటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని ఎనిమిదివేల మంది ప్రజలకు ఒక కోఆపరేటివ్ బ్యాంక్ ఉంది. అయితే గత నెల నుంచి కురుస్తున్న వర్షాల ప్రభావం దానిపై పడింది. వాన నీరు, కొట్టుకొచ్చిన శిథిలాలు బ్యాంక్ రెండు అంతస్తుల భవనంలోని మొదటి ఫ్లోర్‌ను ముంచెత్తాయి. దాంతో దాని షటర్లు దెబ్బతిన్నాయి. ఈ విపత్తుతో కోట్లాది రూపాయల నగదు, బంగారం డిపాజిట్లపై ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది. స్థానిక వ్యాపారి ఒకరు మాట్లాడుతూ.. "మా ప్రాంతంలో ఉన్న బ్యాంక్ ఇదొక్కటే. చాలాకాలం నుంచి ఇది నడుస్తోంది. దీనిలో ప్రతిరోజు భారీ సంఖ్యలో లావాదేవీలు జరుగుతుంటాయి. ఇప్పుడు అందులో ఉంచిన నగదు, బంగారం, పత్రాలు ఏమైఉంటాయో?" అని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ వరదల్లో ఏవైనా కొట్టుకుపోయి, దోపిడీకి గురికావొచ్చని స్థానికులు కాపలాకాస్తుండటం గమనార్హం. జూన్ 20 నుంచి జులై 6న హిమాచల్ ప్రదేశ్‌లో 23సార్లు ఆకస్మిక వరదలు వచ్చాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో ఇప్పటివరకు 78 మంది ప్రాణాలు కోల్పోయారు. 37 మంది ఆచూకీ లేకుండా పోయారు. వారికోసం గాలింపు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా సోమ, మంగళ, బుధవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్, ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

### ఇంట్లో అనాథగా 11 నెలల చిన్నారి..

గతవారం మండి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో 11 నెలల చిన్నారి అనాథగా మారింది. రాత్రి సమయంలో భారీ వర్షం కురుస్తుండటంతో నీరు ఇంట్లోకి రాకుండా పక్కకు పంపేందుకు రమేశ్ కుమార్ కుటుంబం ఇంటిబయటకు వచ్చింది. అప్పుడే కొండచరియ విరిగిపడటంతో రమేశ్‌తో సహా భార్య, తల్లి ప్రాణాలు కోల్పోయారు. ఇదేమీ తెలియని 11 నెలల చిన్నారి ఉదయం వరకు ఇంట్లోనే ఒంటరిగా ఉండిపోయింది. సహాయకబృందాలు పాపను రక్షించాయి. అయిన వాళ్లు చనిపోవడంతో ఆ పాప అనాథగా మారింది.




## రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ :** కాచిగూడ–యశ్వంత్‌పూర్ 'వందే భారత్'లో బోగీలు డబుల్ రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. కాచిగూడ–యశ్వంత్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కోచ్‌ల సంఖ్యను పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ రైళ్లు(20703, 20704) ప్రస్తుతం ఎనిమిది కోచ్‌లతో నడుస్తుండగా.. బోగీలను రెట్టింపు (16) చేస్తున్నట్లు తెలిపింది. దీంతో ఇకపై 14 చైర్‌కార్, రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లతో కాచిగూడ–యశ్వంత్‌పుర్–కాచిగూడ మధ్య వందేభారత్ రైళ్లు సర్వీసులందించనున్నాయి. ఈ నిర్ణయం జులై 10వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇప్పటివరకు ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యం 530గా ఉండగా.. తాజాగా 1128కి పెరిగింది. 2023 సెప్టెంబర్ 28న ప్రధాని నరేంద్ర మోదీ కాచిగూడ–యశ్వంత్‌పుర్–కాచిగూడ రైలును వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ రైలును ఎనిమిది కోచ్‌లతో 530 మంది సిటింగ్ సామర్థ్యంతో సర్వీసులందిస్తోంది. తాజాగా బోగీలను రెట్టింపు చేయడంతో 14 చైర్‌కార్ బోగీల్లో 1024మందిబీ రెండు ఎగ్జిక్యూటివ్ కోచ్‌లలో 104మంది చొప్పున మొత్తంగా 1128మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించేందుకు వెసులుబాటు కలగనుంది.



## కాళేశ్వరంపై నివేదిక సిద్ధం!

### ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేత

**హైదరాబాద్:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక దాదాపు సిద్ధమైంది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందించే అవకాశముంది. విచారణలో భాగంగా ఇప్పటి వరకు మొత్తం 115 మందిని కమిషన్ ప్రశ్నించి, వాంగ్మూలాలను నమోదు చేసింది. అంతేకాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలను కూడా క్రోడీకరించి పూర్తి నివేదికను సిద్ధం చేసి.. ఈ నెలాఖరు కల్లా ప్రభుత్వానికి అందించనుంది.



## మోహన్‌బాబు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్:** నటుడు మంచు మోహన్‌బాబు పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. విలేకరి రంజిత్‌పై దాడి చేసిన ఘటనలో మోహన్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని ఇటీవల మోహన్‌బాబు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై వాదనలు వినిపించడానికి పోలీసుల తరఫు న్యాయవాది సమయం కోరడంతో.. తదుపరి విచారణను హైకోర్టు 9వ తేదీకి వాయిదా వేసింది.



## టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- టీబీ వ్యాధికి సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు
- ముల్కనూర్ పిహెచ్సి వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి

**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్ :** గ్రామాల్లో క్షయ వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తుంది. వ్యాధి లక్షణాలున్న ముందుగా గుర్తించి సరైన ట్రీట్మెంట్ తీసుకోకపోవడం, స్మోకింగ్ ఆల్కహాల్ తదితర కారణాల వల్ల టీబీ వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరుగుతున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో సోమవారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, టీబీ నియంత్రణ అధికారిని డాక్టర్ హిమబిందు ఆదేశాల మేరకు టీబీ వ్యాధిగ్రస్తులు, ఆ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ముల్కనూర్ లోని సుధాకర్ హాస్పిటల్ లో ఉచితంగా ఎక్స్రే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాధికి సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబి వ్యాధికి సంబంధించి ఉంటాయని అటువంటి వారు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకుని చికిత్సలు నిర్వహించుకోవాలని సూచించారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గతంలో వ్యాధి బారిన పడ్డ వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. టీబి వ్యాధిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, సూపర్వైజర్లు రాజయ్య సతీష్, ఆశా కార్యకర్తలు కళా, వనజ పాల్గొన్నారు.



## బునాది గాని కాలువ పనులు త్వరగా పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

- పులిగిల్ల గ్రామానికి గ్రంథాలయం ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం సమర్పణ
- పెండింగ్లో ఉన్న పెన్షన్లను విడుదల చేయాలి
- సిపిఎం గ్రామ శాఖ పులిగిల్ల

**వలిగొండ రాజముద్ర న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని పలు సమస్యలపై భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో బునాది గాని కాలువ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. పులిగిల్ల గ్రామంలో వ్యవసాయం సాగు చేయడానికి నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు బునాది గాని కాలువ ద్వారా పులిగిల్ల గ్రామాన్ని రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. పులిగిల్ల నుండి కేర్చిపల్లి వలిగొండ రోడ్డును వేయాలన్నారు అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుండి ఆసరా,వృద్ధాప్య పింఛన్లు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం విడుదల చేసి అర్హులందరికీ పెన్షన్లు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పులిగిల్ల గ్రామంలో జనాభా ఆధారంగా ఇండ్లను అధిక సంఖ్యలో మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో అత్యంత యువత ఉన్నందున ఆటలు ఆడేందుకు క్రీడా ప్రాంగణం స్థలం లేక ఇబ్బంది ఉన్నందున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలన్నారు. పులిగిల్ల గ్రామానికి యువత చదువుకోవడానికి కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నారు మరియు ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక, వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు అలాగే కంచనపల్లి పులిగిల్ల రోడ్డు చేపట్టాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేసి తెలిపారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి రానున్న రోజుల్లో ఈ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో వడ్డమాను వెంకటయ్య, వేముల చంద్రయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ మధు, సిపిఎం నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వేముల అమరేందర్ మారబోయిన ముత్యాలు, బొడ్డు రాములు దయ్యాల నరసింహ, వేముల ప్రవీణ్, సందెల సాయిలు, శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యపై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

- విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితం శూన్యం
- పంట పొలాల్లో చేతికి తగులుతున్న కరెంటు తీగలు
- చివరికి కలెక్టర్ ఆఫీస్ కు చేరుకున్న గుబ్బడి పత్తేపూర్ గ్రామస్తులు



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** కరెంటు సమస్యల మండల సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించిన కానీ సమస్య పరిష్కారం కావడంలేదని సోమవారం వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబు పేట్ మండల్ గుబ్బెడి పత్తేపూర్ గ్రామానికి చెందిన రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. పంట పొలాలలో విద్యుత్ తీగలు మనిషికి తగిలే స్థితిలో ఉన్నా కూడా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. పంట పొలంలో పని చేసుకోవాలన్న విద్యుత్ వైర్లు ప్రమాదంగా మారిన కానీ సంబంధిత మండల అధికారులకు తెలిపిన కానీ పట్టించుకోకుండా రైతుల సమస్యను పరిష్కరించడం లేదని పేర్కొన్నారు. వర్షాకాలంలో వ్యవసాయం చేస్తున్న సందర్భంలో నేల పదనుగా ఉండటంవల్ల విద్యుత్ షాక్ తగిలి జరగరాని ప్రమాదం జరిగితే ఆ తర్వాత బాధ్యులు ఎవరని పేర్కొన్నారు. గుబ్బడి పత్తేపురం గ్రామంలోని పంట పొలాలలో సమస్యను తొలగించి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కు విన్నవించడం జరిగిందని తెలిపారు.

## పెచ్చులూడిపోతున్న ప్రభుత్వ పాఠశాల భవనం

- భయాందోళనలో విద్యార్థులు
- ప్రభుత్వాలు మారినా పాఠశాల దుస్థితి మాత్రం మారలేదని తల్లిదండ్రుల ఆవేదన



**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్:** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల పరిస్థితి అల్లకల్లోలంగా ఉంది. పెచ్చులు ఊడిపడుతున్న శ్లాబ్, వర్షం వస్తే భవనం నీరు కారిపోతుంది , గోడలు నాని పోతున్నాయి. స్కూలు ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోతుంది. విద్యార్థుల భద్రతపై పెను ముప్పుగా మారాయి. ప్రస్తుతం ఈ పాఠశాలలో 26 మంది విద్యార్థులు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు. తలపై పైకప్పు ఉందా అనే అనుమానంతో తరగతులకే హాజరవుతున్నారు. మూడు గదుల పాఠశాల భవనం శ్లాబ్ నుంచి సిమెంట్ పొరలు ఊడిపడటంతో ఎప్పుడెప్పుడు ప్రమాదం జరిగేదోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఉన్నతాధికారులు, అప్పుడు వున్నా ఐఏఎస్ లు ఆమ్రపాలి, అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా



అధికారులు పాఠశాలను సందర్శించినప్పటికీ, ఏ చర్యలూ తీసుకోకపోవడంతో తల్లిదండ్రులు నిరుత్సాహంగా ఉన్నారు. ప్రభుత్వాలు మారినా (బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వరకు), పాఠశాల పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించలేదని వారు వాపోతున్నారు. ఇటీవల అధికారులు ఈ పాఠశాలను మరో పాఠశాలలో విలీనం చేయాలని ఆదేశించగా, తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. "అంత దూరంగా మా పిల్లలను పంపలేము. అవసరమైతే ప్రైవేట్ స్కూల్‌కి పంపుతాం, కానీ పిల్లల భద్రత మొదట," అని వారు ధీటుగా చెప్పారు. సగం పైపెచ్చులు కూలిపోయిన భవనం, ఎప్పుడూ తడిగా ఉండే తరగతి గదులు, నీటిసేకరణ సమస్యల మధ్య పిల్లలు చదువుకునే పరిస్థితి లేదు. విద్యాభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటించే పాలకులు ముల్కనూర్ పాఠశాలపై మాత్రం కనీస దృష్టి పెట్టలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పిల్లల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. లేకపోతే, ఇది కేవలం మౌలిక వసతుల లోపమే కాక, నిస్సహాయ చిన్నారుల భవిష్యత్తుపై నేరమవుతుంది.

## మా డబ్బులు వచ్చేది ఎన్నడు..?

- సహారా పరివార్ బాధితుల ఎదురుచూపు
- సహారా బాదితులు ఏజెంట్ల ఇంటి చుట్టూ ప్రదక్షిణలు
- మంత్రి దృష్టికి సహారా బాధితుల సమస్య

SAHARA INDIA PARIWAR

**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్ :** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం ముల్కనూర్ లో వేలాది మంది సామాన్య ప్రజలు కూలి పనులకు వెళ్తూ, పస్తులు ఉంటూ తమ కష్టార్జితాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పైసా పైసా కూడబెట్టారు. రోజు, నెల నెల వారిగా సహారా ఇండియా పరివార్ కంపెనీలో పొదుపు చేశారు. కానీ ఆ పొదుపు కాల పరిమితి పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా కూడా తమ డబ్బులు తమకు ఇవ్వకుండా సహారా కంపెనీకి చెందిన డబ్బులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని త్వరలోనే అందరికి డబ్బులు తిరిగి చెల్లిస్తాము అని చెప్పి తీరా సమయానికి సహారా ఆఫీస్ మూసి వేయడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాము జమ చేసిన డబ్బులు విడుతల వారీగా కూడా చెల్లించకుండా తమకు అన్యాయం చేస్తున్నారని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ముల్కనూర్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాదిమంది వినియోగదారుల వద్ద. సహారా ఏజెంట్లు డబ్బులు జమ చేశారని ఏజెంట్ల ఇంటి చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణాలు చేసినప్పటికీ రేపు మాపు అంటూ సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉన్నాయని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. వారు మాత్రం ఆర్థికంగా బాగా అభివృద్ధి చెందినారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ తో తమకేం సంబంధం అని తాము కట్టిన డబ్బులు వడ్డీతో సహా తమకు చెల్లించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలను అర్థం చేసుకొని తమకు న్యాయం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే, బీసీ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను వేలాది మంది బాధితులతో కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతామని సహారా బాధితులు "రాజముద్ర" విలేఖరికి తమ గోడును వెలిబుచ్చుకున్నారు.

## నవాబుపేట్ మండల కేంద్రంలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** నవాబు పేట్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ జండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజానాయకుడు మందకృష్ణ మాదిగని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చంద్రశేఖర్ మాదిగ, రామచంద్రయ్య మాదిగ, జానీ మాదిగ, బుచ్చయ్య మాదిగ, బద్రి మాదిగ, చెంద్రయ్య మాదిగ, రాంచేందర్ మాదిగ, రత్నం మాదిగ, లక్ష్మణ్ మాదిగ, మండల జనరల్ సెక్రెటరీ ప్రకాష్ మాదిగ, ఎత్రాస్‌పల్లి గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ, వట్టిమినపల్లి గ్రామ అధ్యక్షులు పరమేష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, పరమేష్ మాదిగ, సంతు పాల్గొన్నారు.



## చిన్న కందుకూరుకు వెళ్లే దారి సమస్యను తీర్చిన విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు రాజముద్ర న్యూస్:** గత కొంతకాలంగా బహదూర్ పేట నుండి చిన్న కందుకూరుకు వెళ్లే మార్గాన్ని ఇద్దరు రైతులు అక్రమంగా కబ్జా చేసి గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగింది. ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలన్న దృష్టికి తీసుకెళ్లగానే తానే స్వయంగా వచ్చి ఇట్టి సమస్యపై ఇరువురు రైతులతో చర్చించి ఇట్టి బాటను క్లియర్ చేయడం జరిగింది. ఆ ఇద్దరు రైతులకు ఒకవేళ నష్టం జరిగితే అట్టి నష్టపరిహారాన్ని తానే స్వయంగా ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. ఈ విషయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రోజు బీర్ల ఐలన్న చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు మరియు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

## బాసర ఐఐటిలో సీటు సంపాదించిన సుమయ్యకు సన్మానం

**భారత్ నగర్ కాలనీ వాసి పాశికంటి శ్రీనివాస్**

**ఆలేరు రాజముద్రం న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి 10 వ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలై, బాసర ఐఐటి లో సీటు సంపాదించిన భారత్ నగర్ కాలనికి చెందిన ఎండీ సుమయ్య ని భారత్ నగర్ కాలనీ వాసి పాశికంటి శ్రీనివాస్ శాలువతో సన్మానించి నోట్ పుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అందరూ కలిసి అభినందనలు తెలిపి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాశికంటి శ్రీనివాస్, భేతి రాములు, ఆడెపు బాలస్వామి, రాచర్ల నర్సింహులు, గుజ్జ అశోక్, గుండు నగేష్, భోగ సంతోష్, మంగళపల్లి వెంకటేష్, ఆడెపు పురుషోత్తం, నారాయణ శంకర్, భేతి గణేష్, గుజ్జ పురుషోత్తం, విద్యార్థులు కాలనీ వాసులు పాల్గొని సుమయ్య ని అభినందనలు తెలిపారు.





## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్ :** చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు గంగారం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల మండల కో ఇంచార్జి చేవెళ్ల మల్లికార్జున, మాజీ సర్పంచులు జహంగీర్, ఉరడి నర్సింలు, మాజీ ఎంపిటిసి, మాజీ వైస్ ఎంపిపి కర్నె శివప్రసాద్ మాజీ ఉప సర్పంచి ఎస్ విట్టలయ్య పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ.. ఎమ్మా ర్పీఎస్ గత 30 ఏళ్ల పోరాడి సాధించుకునటువంటి రిజర్వేషన్ ఫలాలను ముందు అందరికీ అందేలా కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెంటయ్య, డి ఎమ్ చందు, యాదయ్య, మల్లేష్, రమేశ్, కమిటీ మెంబెర్స్ ఎన్ మహేందర్, డి ఎన్ రాజు, సి రాము, ఎన్ ప్రవీణ్, డి మహేందర్, యు రాజు, యు అనిల్, సంజీవయ్య, జైరాజ్, అశోక్, మహమ్మద్ మొయిజ్, ఎన్ యాదగిరి, శ్రీకాంత్, శివాజీ, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దేవా ఫుడ్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య

**శంకర్‌పల్లి, రాజముద్ర న్యూస్ :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన దేవా ఫుడ్ కోర్ట్ ని సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ప్రోప్రేటర్ మురళీకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రెస్టారెంట్ విజయంతంగా ముందుకు నడవాలని, రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని, వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నానని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కస్టమర్లకు సేవలు అందించాలని సూచించారు. ఎమ్మెల్యేను ఫుడ్ కోర్టు యజమాని మురళీకృష్ణ శాలువాతో సత్కరించారు. ఫుడ్ కోర్టు యజమాని మురళి కృష్ణ, డా. సౌజన్య దంపతులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మాజీ సర్పంచులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్, మాణిక్యం, డా. విజయకుమార్, డా. అనూష తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఏ ప్రాసెస్ లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సంబరాలు

**ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ దినోత్సవ వేడుకలు**

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామ బస్ స్టాప్ ముందు మాజీ సర్పంచ్ మేనేపల్లి అనంతయ్య ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు, 31వ ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దండోరా జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీనపల్లి అనంతయ్య మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 31 సంవత్సరాల పోరాట ఘట్టాలను,మన జాతి సాధించిన తొమ్మిది శాతం వాటా రిజర్వేషన్స్ గురించి వివరించడం జరిగింది. మందకృష్ణ మాదిగ అనగారిన వర్గాల ప్రజల కొరకు అనేక సామాజిక ఉద్యమాలను నడిపి ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇలాంటి పోరాట ఘట్టాలను మన ప్రజలకు వివరిస్తూ అనేకమందిని ఏకం చేస్తూ మరో పోరాటానికి సిద్ధమవుదామని తెలియజేశార.. చిన్నపిల్లలకు గుండెపోటు వచ్చినప్పుడు తల్లిదండ్రులకు డబ్బులు లేక ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికిని మందకృష్ణ మాదిగ ఎంతో మంది పిల్లలకు సహాయంచేశారు. ఆరోగ్యశ్రీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ కార్డు కొరకు కొట్లాడినా గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు డప్పు పోచయ్య, కక్కిన గారి కృష్ణ, ఆర్కతల సమ్మయ్య, కట్టెల నాగరాజు, డప్పు నర్సింలు, సూర్యపేట పోచయ్య, పామగళ్ల మహేందర్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు తలారి ఆనంద్, తలారి రమేష్, గుంతపల్లి రాజు, మ్యాతరి శ్రీనివాస్, తలారి జగన్, మీనపల్లి భాను పాల్గొన్నారు.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక



## వీఆర్వో, వీఆర్ఏలకు మరొక అవకాశం ఇవ్వండి

**ఆలేరు రాజముద్ర న్యూస్:** పూర్వ వీఆర్వోలు పూర్వ వీఆర్ఏలకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ పరిపాలన అధికారులుగా మరొక అవకాశం ఇవ్వండి అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ, నల్లగొండ జిల్లా నాయకులు మహమ్మద్ నజీర్ లు కలిసి విన్నవించడం జరిగింది. దానికి గాను మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, ఇప్పటికే క్యాబినెట్ పై అయిన 3500 మందికి గ్రామ పరిపాలన అధికారులుగా అవకాశం కల్పిస్తూ మరియు పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు మరియు పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇందుకు గాను రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ రాజముద్ర న్యూస్ :** వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యనుభ్యసించినటువంటి లింగస్వామి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించి, అంచలంచెలుగా ఎదుగుతూ పదోన్నతిపై ఇటీవల యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతిని పొందారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ తమ గ్రామంలో చదివి మున్సిపల్ కమిషనర్ గా చేయడం తమ ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ మనోజ్, సాల్వేర్ ఉపేందర్, ఈదుల నరేష్ పాల్గొన్నారు.



## పులిగిల్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామ ఎం ఆర్ పి ఎస్ కమిటీ తరపున ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పల్లెర్ల నరసింహ పర్యవేక్షణలో గ్రామ శాఖ అధ్యక్షులు వేముల చంద్రయ్య గారు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది పల్లెర్ల యాదగిరి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘపాక సాయి, వేముల ఆనంద్, వేముల లింగయ్య, బొడ్డు బిక్షపతి, మంద భరత్, వేముల అశోక్, వేముల నరసింహ, పెద్దగాని మారయ్య, మామిడి దావీదు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.



## 11వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**ఆలేరు రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణములో 11వ వార్డులో సోమవారం రోజు వరకు 20 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిచారు. అందుకు గాను 11వ వార్డు ప్రజలు ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ధన్యవాదములు తెలిపారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సేవలు చేస్తూ నిరుపేదలకు ఇల్లు కట్టుకునే కలను నిజం చేస్తూ వాళ్ల కలలను సహకారం చేస్తూ ఉన్న ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆలేరు మున్సిపల్ ఎలక్షన్లలో కౌన్సిలర్లను, చైర్మన్ లను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఏ ఏజాస్, జూకంటి సంపత్, మల్లెల శ్రీకాంత్, బండారి వెంకటేష్, గరికపాటి రాజేష్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## సుందరయ్య భవనంలో
# ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం

### ఎంపి ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు

**ఆలేరు రాజముద్ర న్యూస్:** సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం ఎండి పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ ఆవాజ్ సంఘం మైనార్టీల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే కాకుండా మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాట నిర్వహిస్తుందని మైనార్టీలలో అక్షరాస్యత వారి సామాజిక అసమానతలు రూపుమాపే విధంగా ఆవాజ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనార్టీలపై కక్ష సాధింపు చర్యలతో నిరంతరం వారిపై అణిచివేత కొనసాగిస్తుందని బిజెపి అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలలో మైనార్టీల ఇండ్లపై బుల్డోజర్లు నడిపిన ఘనత బీజేపీకి ఉందని మైనార్టీలను భయభ్రాంతులను గురిచేసి, ఈ సమాజంలో రెండవ తరగతి పౌరులుగా చూస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా ఆవాజ్ నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని దేశంలో ప్రజల మధ్య సోదర భావం పెరగాలంటే ఈ దేశానికి లౌకికవాద ప్రజాస్వామ్య మార్గమని దీని కోసం ఆవాజ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మైనార్టీలపై తప్పుడు ప్రచారాలు చేసే బిజెపి పాలకులు మైనార్టీ స్థితిగతులపై అధ్యయనం చేసిన జస్టిస్ సచార్ కమిషన్ తమ నివేదికను ప్రవేశపడుతూ దేశంలో మైనార్టీల పరిస్థితి దళిత గిరిజనుల పరిస్థితుల కంటే దీనంగా ఉన్నాయని వాళ్ల అభివృద్ధి కోసం అనేక సూచనలు చేసినప్పటికీ ఈ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి పాలకులు గత 11 సంవత్సరాలుగా మైనార్టీల బతుకులు మారే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పైగా మైనార్టీలపై మూక దాడులకు పాల్పడే విధంగా కొన్ని వర్గాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రజల మధ్య ఐక్యత సోదర భావం ఉండి ముందుకు కదిలినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అలా కాకుండా దేశంలో ఉన్న 20 శాతం మంది మైనార్టీల జీవన ప్రమాణాలు అట్టడుగున దిగ్గజారిపోయి దేశం అభివృద్ధి చెందినప్పటికీ అది వికలాంగత్వమే అవుతుందని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని అన్నారు. గద్వాలలో జరుగుతున్న ఆవాజ్ 3 వ రాష్ట్ర మహాసభలలో దేశంలో పెరిగిపోతున్న విద్వేషాలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు లౌకికవాదానికి ఎదురవుతున్న సవాళ్లు ప్రజాస్వామ్య పరిరక్షణ లాంటి అంశాలపై అనేక చర్చలు జరుగుతాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే లతీఫ్, తుర్కపల్లి సంఘం రాష్ట్ర నాయకులు షేక్ ఇమామ్‌పాషా, ఆవాజ్ జిల్లా నాయకులు మీరు యూసుఫ్ అలీ, ముక్తార్ హుస్సేన్, ఎండి జహీర్, ఎండి సాజిద్, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**వలిగొండ రాజముద్ర న్యూస్ :** వలిగొండ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని టేకుల సోమారం,పహిల్వాన్ పురం, రెడ్లరేపాక, సుంకిశాల, పులిగిల్ల, కంచనపల్లి, కేర్చిపల్లి, వెలవర్తి, మొగిలిపాక, తుర్కప ల్లి గ్రామంలో పర్యటించి ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ ఒక కోటి ఇరవై లక్షలు, ఎస్డిఎఫ్ నిధులు 80 లక్షల రూపాయలు నిధుల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అదేవిధంగా త్వరలోనే పునాది గాని కాలువ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీటి ఇబ్బందిని తీర్చనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, భీమా నాయక్,మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, చేగురి మల్లేశం, చిలుగూరు సత్తిరెడ్డి, తుమ్మల యుగేందర్ రెడ్డి,





గుర్రం లక్ష్మారెడ్డి,మాజీ ఎంపిటిసి గుణగంటి రమేష్, శ్రీకాంత్, జంగం శంకరయ్య, చెరుకు శివయ్య, బుగ్గ వెంకటేశం, పాశం స్వామి, కంచి రాములు, జక్క దామోదర్ రెడ్డి, బుగ్గ మనోజ్, వడ్డేమాన్ దేవేందర్, దయ్యాల శ్రీశైలం, వెంకటేశం, ఉకుర్తి స్వామి, వెంకట రమణారెడ్డిపబ్బు ఎల్లయ్య, మామిడి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పులిగిల్ల పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి 36 లక్షలు మంజూరు

మండలంలోని పెద్ద గ్రామమైన పులిగిల్ల గ్రామంలో ఉన్నత పాఠశాలకు 36 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం జరగనున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేశామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేయని అభివృద్ధిని తమ పాలనలో చేసి చూపిస్తామని వారు అన్నారు. అలాగే గోలిగూడెంలో ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ సత్యనారాయణ ఎంఈఓ భాస్కర్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత

**ఆత్మకూర్( ఎం) రాజ ముద్ర న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ గారి తల్లి నర్సమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది... కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థివ దేహంపై పూలమలాలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్నీ పరామర్శించడం జరిగింది అనంతరం. ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు నాగం లక్ష్మారెడి,రంగ స్వామి,దొంతరబోయిన భాస్కర్,



వేముల నర్సింగరావు, ఎలగందుల మహేష్, బద్దుల వెంకన్న, తవిటి రాజు, గట్టు శేఖర్,కొంగరి విద్యాసాగర్,తొండల అనిల్ ,అజయ్,అర్జున్,సాయి తగితరులు పాల్గొన్నారు.

## పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవంలో
# పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూర్(ఎం) రాజముద్ర న్యూస్ :** ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. తెలంగాణ రాష్ట్ర పరంపర్య వైద్య మహాసంగ ప్రథమ పరుచుకొస్తవంలో జాతీయ నిరంతర సాంప్రదాయ విజ్ఞాన సదస్సు యాదగిరిగుట్ట పట్టణంలో పద్మశాలి సత్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పురాతన భారతీయ వైద్య విధానాలను మూలికలు విత్తనాలు మొక్కలను పరిశీలించారు ఆ తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో అనేక రోగాలు వస్తున్నాయని పురాతన పురాతన భారతీయ వైద్య విధానంలో అన్ని అనారోగ్యాలకు పరిష్కారం ఉందన్నారు మనకు పకృతిలో దొరికే మూలికలు మొక్కలు ఎన్నో రోగాలను ఔషధాలను పనిచేస్తాయి అన్నారు ఇంగ్లీష్ మందుల కంటే పకృతి వైద్యం బాగుంటుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ఫారం పర్య వైద్య మహా సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు తెలంగాణ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పతులు రఘుపతి అలాగే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కేరళ కర్ణాటక తమిళనాడు చత్తీస్గడ్ జారండ్ వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఫారంపర్య వైద్యులు వైద్య పండితులు ఈ సదస్సులో పాల్గొన్నారు పకృతి వైద్యం ప్రతి రోగాన్ని నయం



చేస్తుంది అని వైద్యులు వైద్య కొండ సోమయ్య ట్రెడిషనల్ హెల్త్ బోనగిరి వైద్య పండితుగా సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని భావిస్తూ యాదాద్రి భువనగిరి ప్రజలకు పకృతి వైద్యం పకృతి వైద్య వలన కలిగే లాభాలు పకృతి వైద్య వలన రోగాన్ని ఏ విధంగా తగ్గించుకోవాలి ఏ విధంగా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పరంపర వైద్యం సంఘ అధ్యక్షులు శ్రీ దొంతియాద్రి మహర్షి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి శ్రీ రామం చి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నా వద్ద డబ్బులేదని చెప్పా..

### అందులో తప్పేముంది?: కంగనా రనౌత్

**హిమాచల్‌ప్రదేశ్:** హిమాచల్ ప్రదేశ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం పర్యటించిన మండి ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై కంగన స్పందించారు. తాను మండిని సందర్శించినప్పుడు అక్కడి ప్రజలకు సహాయం చేయడానికి తాను కేంద్రమంత్రిని కాదని.. విపత్తు నిర్వహణ నిధులు అందించడానికి తన దగ్గర డబ్బు లేదని చెప్పిన మాటల్లో తప్పేముందని ప్రశ్నించారు. అక్కడ కేవలం తన పరిస్థితిని మాత్రమే వారికి తెలియజేశానని అన్నారు. "వరద ప్రాంతాల్లోని ప్రజలకు నేను ఎంపీ స్థానంలో ఉండి ఏమి చేయగలననే విషయాన్ని, వాస్తవాలను మాత్రమే చెప్పాను. నిధులు లేనప్పుడు ఒక ఎంపీగా ఆందోళన లేవనెత్తాల్సిన బాధ్యత నాకు ఉంది. హిమాచల్ ప్రదేశ్‌కు ప్రత్యేక పాకేజీని కోరుతూ చేస్తూ..ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తాను. కానీ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పరిస్థితిని పట్టించుకోకుండా నేను చెప్పిన మాటలపై తప్పుడు ప్రచారం చేస్తోంది" అని కంగన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులు గా హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. ఈ వర్షాల కారణంగా మండి జిల్లాలో మరణించిన వారి సంఖ్య 75కు చేరింది. ఈ నేపథ్యంలోనే మండి ఎంపీ కంగన రనౌత్ ఆదివారం ఆయా ప్రాంతాలను సందర్శించారు. తునాగ్‌లో వరద బాధితులతో మాట్లాడుతూ.. వరదలో చిక్కుకున్న కుటుంబాలను ఆదుకుందామంటే తన వద్ద ఎటువంటి విపత్తు సహాయ నిధులు కానీ.. క్యాబినెట్ పదవి కానీ లేదంటూ వ్యాఖ్యానించారు. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని పొందడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులకు ఎటువంటి సహాయం చేయట్లేదని మండిపడ్డారు. కంగన వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు విమర్శించాయి. అప్పటికే వరదలో సమస్తం పోగొట్టుకున్న ప్రజలను మరింత బాధ పెట్టేలా ఆమె వ్యాఖ్యలు చేయడం సరైన చర్య కాదంటూ దుయ్యబట్టాయి.




## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

- పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని
- విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా ?

**న్యూఢిల్లీ :** ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన అనంతరం ప్రస్తుతం అతడు జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. ముంబయి సహా భారత్‌లోని వివిధ ఉగ్రదాడుల విషయంలో ఆయన పాత్రపై ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈనేపథ్యంలో తహవ్వుర్ రాణా సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. ముంబయి ఉగ్రదాడుల్లో తన ప్రమేయం ఉన్నట్లు అతడు అంగీకరించాడని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆ సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని.. అంతేకాకుండా అప్పట్లో తాను పాకిస్థాన్ ఆర్మీకి నమ్మకమైన ఏజెంట్‌గా వ్యవహరించానని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ యుద్ధం సమయంలోనూ పాకిస్థాన్ సైన్యం తనను సౌదీ అరేబియాకు పంపిందని తహవ్వుర్ రాణా అధికారులకు తెలిపాడు. తాను, తన స్నేహితుడు హెడ్లీ పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో అనేక శిక్షణ సెషన్‌లలో పాల్గొన్నట్లు పేర్కొన్నాడు. ఈ ఉగ్ర సంస్థ పాక్ గూఢచార నెట్‌వర్క్‌గానూ పనిచేస్తుందన్నాడు. ఉగ్రవాదుల ప్రణాళికలో భాగంగా తన సంస్థకు చెందిన ఇమిగ్రేషన్ సెంటర్‌ను ముంబయిలో ప్రారంభించడానికి తాను ముంబయికి వచ్చానని.. అందులోభాగంగా పలు ఆర్థిక లావాదేవీలు సైతం చేశానని అతడు పేర్కొన్నాడు. ఆ సమయంలో ముంబయిలోని ప్రఖ్యాత రైల్వేస్టేషన్ ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ సహా పలు ప్రదేశాలను సందర్శించినట్లు తెలిపాడు. ముంబయి దాడుల్లో పాకిస్థాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ సహకారం కూడా ఉందని ఆయన చెప్పినట్లు సమాచారం. దీంతో వీలైనంత త్వరగా ఆయనను అదుపులోకి తీసుకోవడానికి ముంబయి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. కొన్నేళ్లు లాస్‌ఏంజెలెస్ జైల్లో శిక్ష అనుభవించాడు. అతడిని తమకు అప్పగించాలంటూ భారత్ పలుమార్లు కోరగా ఈ ఏడాది ఏప్రిల్‌లో అమెరికా అతడిని భారత్‌కు అప్పగించింది. నాటినుంచి రాణా జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు.



## మస్క్ గాడి తప్పాడు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య మరోసారి వైరం నెలకొంది. అధ్యక్షుడు తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లును బహిరంగంగా వ్యతిరేకించిన మస్క్.. అన్నట్లుగానే కొత్త పార్టీని ప్రకటించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ టెస్లా అధినేతపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన గాడితప్పారని, పార్టీ ప్రకటన హాస్యాస్పదమని మండిపడ్డారు. ఈ మేరకు తన ట్రూత్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు. "గత ఐదు వారాలుగా ఎలాన్ మస్క్ పూర్తిగా నియంత్రణ కోల్పోవడం విచారకరం. మా మధ్య బంధాన్ని దారుణంగా ముగించేస్థితికి ఆయన చేరుకున్నారు. అమెరికాలో మూడో రాజకీయ పార్టీ అనేది విజయవంతం కాదని, అలాంటి వ్యవస్థను అమెరికన్లు అంగీకరించరని చరిత్ర చెబుతోంది. అయినా కొత్త పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమ య్యారు. రెండు పార్టీల వ్యవస్థను అనుసరిస్తున్న దేశంలో ఇలాంటి మూడో పార్టీ గందరగోళానికి, ఘర్షణలకు తావిస్తుం ది" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రస్తుతం డెమోక్రా ట్లలో విశ్వాసం సన్నగిల్లింది. రిపబ్లికన్ల ప్రభుత్వం సజావుగా నడుస్తోంది. ఇటీవల దేశ చరిత్రలోనే తొలిసారి ఓ భారీ బిల్లు ను ఆమోదించుకున్నాం. అది చాలా గొప్ప బిల్లు.. కానీ, మస్క్ కు మాత్రం కాదు. ఎందుకంటే దానివల్ల మస్క్ కోరుకుంటున్న తప్పనిసరి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం సాధ్యం కావట్లేదు. చాలా తక్కువ సమయంలో ప్రతిఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేయాలని ఆయన కోరుకుంటున్నారు. దీన్ని నేను ముందునుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. ఈ బిల్లుతో ఇప్పుడు ప్రజలు తమకు నచ్చిన వాహనాన్ని కొనుగోలు చేయొచ్చు. అమెరికా ప్రజలను రక్షించడానికే నా మొదటి ప్రాధాన్యం" అని ట్రంప్ తన పోస్ట్‌లో స్పష్టంచేశారు. 'అమెరికా పార్టీ'ని స్థాపిస్తున్నట్లు మస్క్ 'ఎక్స్' వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని, ప్రజ లకు స్వేచ్ఛ ఇవ్వడంకోసం ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. తన పార్టీ ద్వారా దేశంలోని ద్విపార్టీ వ్యవస్థను సవాలు చేయనున్నట్లు వివరించారు. అయితే తన పార్టీని ఎక్కడ రిజిస్టర్ చేసేదీ ఆయన వెల్లడించలేదు.

# బజ్‌బాల్ క్రికెట్‌కు భారత్ భయపడదు

### ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ వ్యాఖ్యలు



ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. అసాధ్యమనుకున్న రికార్డును సొంతం చేసుకున్న భారత జట్టుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. అదీనూ ఇంగ్లాండ్‌కు చెందిన మాజీ క్రికెటర్ల నుంచే అభినందనలు రావడం గమనార్హం. ఇంగ్లాండ్ 'బజ్‌బాల్' క్రికెట్‌కు ఇతర జట్లేమన్నా జంకుతాయేమో కానీ.. భారత్ మాత్రం భయపడదని మాజీ ఆటగాడు మాంటీ పనేసర్ వ్యాఖ్యానించాడు. అలాగే మైదానంలో ప్రశాంతంగా ఉండే శుభ్‌మన్ గిల్‌ను విరాట్ కోహ్లీ సారథ్యంతో పోల్చడం కూడా సరైంది కాదని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ తెలిపాడు. "రెండో టెస్టులో విజయంతో భారత్ జట్టులో ఆత్మవిశ్వాసం అమాంతం పెరుగుతుంది. ఆ జట్టు ఆటను చూస్తుంటే ఇంగ్లాండ్ బజ్‌బాల్‌కు భయపడమన్నట్లుగా ఉంది. జట్టులో ప్రతిఒక్కరిపైనా మేనేజ్‌మెంట్ నమ్మకంతో ఉంది. శుభ్‌మన్ గిల్ అద్భుతమైన నాయకత్వ ప్రతిభ ప్రదర్శించాడు. బ్యాటర్‌గానూ జట్టును ముందుండి నడిపించాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత జట్టుకు తొలి విజయం. చరిత్రలో నిలిచిపోయే క్షణాలు. ఈ ఉత్సాహంతో లార్డ్స్‌లో మరింత దూకుడుగా ఆడే అవకాశం ఉంది. ఇంగ్లాండ్‌పై 20 వికెట్లు తీయడం అతిపెద్ద ఎచీవ్‌మెంట్. బౌలింగ్ కాంబినేషన్ బాగుంది. లార్డ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా కూడా జట్టుతో కలుస్తాడు. అప్పుడు టీమ్‌ఇండియా బౌలింగ్ ఎటాక్ మరింత బలంగా మారడం ఖాయం. ఇంగ్లాండ్ బౌలర్ బషీర్ ఎక్కువగా పరుగులు ఇవ్వడం పెద్ద దెబ్బ" అని పనేసర్ వ్యాఖ్యానించాడు.

### సీనియర్ల నుంచి సలహాలు తీసుకుంటూ..

"శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా ఇదే తొలి సిరీస్. హెడింగ్లేలో అతడు సారథిగా అనిపించలేదు. సీనియర్లతోపాటు డగౌట్ నుంచి సలహాలు తీసుకుంటూ కనిపించాడు. కానీ, రెండో టెస్టులో మాత్రం చాలా పరిణతి సాధించాడు. ఓడినప్పుడు కెప్టెన్‌ను విమర్శించడం, గెలిచినప్పుడు పొగడటం చాలా ఈజీ. మొదటి మ్యాచ్‌లో ఎక్కువగా ఇతరుల సలహాల పైనే ఆధారపడినట్లు అనిపించింది. ఇప్పుడు కూడా పంత్, కేఎల్ నుంచి సాయం తీసుకుంటున్నప్పటికీ.. స్వతహాగా నిర్ణయాలు తీసుకొంటూ నిఖార్సైన కెప్టెన్‌లా కనిపించాడు. అయితే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో గిల్‌ను పోల్చకూడదు. ఈ యువ బ్యాటర్ మైదానంలో ప్రశాంతంగా ఉంటూ నడిపిస్తోన్న తీరు అభినందనీయం" అని నాజర్ హుస్సేన్ వెల్లడించాడు.



## 'ఉపఖండ పిచ్'లా ఉందంటూ కామెంట్లు..

### బెన్ స్టోక్స్‌ను ఆడేసుకున్న ఫ్యాన్స్

ఎడ్జ్‌బాస్టన్‌లో తమకు తిరుగు ఉండదని భావించిన ఇంగ్లాండ్‌కు భారత్ చుక్కలు చూపించింది. దాదాపు 1000కి పైగా పరుగులు చేసింది. అందులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌వే 430 రన్స్. చివరికి ఇంగ్లాండ్ 336 పరుగుల తేడాతో చిత్తు కావడంతో బెన్ స్టోక్స్ 'పిచ్'పై నిందలేయడం మొదలుపెట్టాడు. ఉపఖండ పిచ్‌లా అనిపించిందంటూ చేసిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది ఇంగ్లాండ్ జట్టు ఫ్యాన్స్‌కే నచ్చకపోవడం గమనార్హం. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బజ్‌బాల్ ఆడే ఇంగ్లాండ్ జట్టు రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తడబాటుకు గురైంది. భారత బ్యాటర్లు కొట్టిన పిచ్‌పై మీరు ఎందుకు పరుగులు చేయలేకపోయారనే ప్రశ్నలు ఇంగ్లాండ్ కెప్టెన్‌కు ఎదురయ్యాయి. "మ్యాచ్ జరిగే కొద్దీ మా బ్యాటర్లకు పరుగులు చేయడం కష్టంగా మారింది. పిచ్ పర్యాటక జట్టుకు అనుకూలమైంది. నిజాయతీగా చెప్పాలంటే 'ఉపఖండ' పిచ్‌లా మారిందని అనిపిస్తోంది. రోజులు గడిచేకొద్దీ పరుగులు రాక ఇబ్బందిగా మారింది. భారత బౌలింగ్ ఎటాక్ బాగుంది. వారికి బాగా అలవాటైన పిచ్ కండీషన్‌లా అనిపించింది" అని స్టోక్స్ వ్యాఖ్యానించాడు. దీంతో అతడిని 'ఏడ్చే పిల్లాడు'గా అభివర్ణిస్తూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది.




## రూ.17 కోట్ల ఐపీఓకు 646 రెట్ల సబ్‌స్క్రిప్షన్

క్రయోజనిక్ ఓజీఎస్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఇష్యూకు ఇన్వెస్టర్ల నుంచి ఊహించని స్పందన లభించింది. రూ.17.77 కోట్ల విలువైన ఈ ఎస్ఎంఈ ఐపీఓకు ష్యూకు 646.47 రెట్ల స్పందన వచ్చింది. ముఖ్యంగా రిటైల్, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన అనూహ్య డిమాండ్‌తో రికార్డు స్థాయిలో బిడ్లు దాఖలయ్యాయి. 55 శాతం ప్రీమియంతో మార్కెట్‌లో లిస్ట్ అవ్వొచ్చని గ్రే మార్కెట్ ప్రీమియం సూచిస్తోంది. క్రయోజనిక్ ఓజీఎస్ ఐపీఓలో రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించిన కోటాలో 773.80 రెట్ల స్పందన లభించింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 674.34 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. క్యూఐబీ కోటా 209.59 రెట్లు బిడ్డింగ్‌లు వచ్చాయి. ఐపీఓలో ఇష్యూ ధర రూ.47 కాగా.. లిస్టింగ్‌లో దాదాపు రూ.70పైనే లిస్ట్ కావొచ్చన్నది అంచనా. బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌పై జులై 10న లిస్ట్ అవుతుంది. ఐపీఓకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.5.05 కోట్లు సేకరించింది. వడోదరకు చెందిన నీలేశ్ నట్వర్లాల్ పటేల్, కిరణ్‌బెన్ నీలేశ్‌భాయ్ పటేల్, ధైర్య పటేల్ ఈ సంస్థకు ప్రమోటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఆయిల్, గ్యాస్ పరిశ్రమలకు పరికరాలను తయారు చేసే ఈ కంపెనీకి గుజరాత్‌లో 8,300 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాంట్ ఉంది. గతేడాది మార్చి నాటికి ఈ సంస్థలో 23 మంది శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. రుణాలేవీ లేవని కంపెనీ పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.33 కోట్లు ఆదాయాన్ని ఆర్జించిన ఈ కంపెనీ.. రూ.6.12 కోట్ల లాభాన్ని నమోదుచేసింది.

## మరో పొరపాటుకు నో ఛాన్స్..

### జేన్‌స్ట్రీట్ ఉదంతంపై స్పందించిన సెబీ చీఫ్



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్‌లో అక్రమ పద్ధతుల ద్వారా వేల కోట్లు ఆర్జించిన అమెరికా హెడ్జ్ ఫండ్ జేన్ స్ట్రీట్ వ్యవహారంపై సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే స్పందించారు. అలాంటి ఉదంతాలు 'మరోసారి జరగబోవు' అని పేర్కొన్నారు. నిఘా వ్యవస్థల బలోపేతంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంలో జేన్‌స్ట్రీట్ గురించి ప్రశ్న ఎదురైంది. దీనికి బదులిస్తూ.. ఈ తరహా మోసాలు జరగనివ్వబోమని పేర్కొన్నా రు. ఇందులో నిఘా వ్యవస్థ లోపం కూడా ఉందని పేర్కొన్నారు. మన స్టాక్‌మా ర్కెట్లో చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడిన అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూపు అనే సంస్థపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ శుక్రవారం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమం గా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. అందులో రూ.4,8 43 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. దేశీయ స్టాక్‌మార్కెట్ల చరిత్రలో సెబీ ఇంత పెద్దమొత్తాన్ని పెనాల్టీ రూపంలో రాబట్టాలని నిర్ణయించటం ఇదే ప్రథమం. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## '7 ఏళ్లలో 5 వేల కోట్ల నష్టం'

### లింక్డిన్ పోస్ట్‌పై స్పందించిన క్రెడ్ సీఈఓ




ప్రస్తుత స్టార్టప్ ప్రపంచంలో కునాల్ షా పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. సాధారణ కుటుంబ నేప థ్యంతో నుంచి వచ్చిన ఆయన.. 'క్రెడ్' అనే అతిపెద్ద ఫైనాన్షి యల్ యాప్‌ను తీర్చిదిద్దారు. అయితే, కునాల్ షా గురించి లింక్డిన్‌లో పెట్టిన ఓ పోస్టు వైరల్‌గా మారింది. 15 ఏళ్ల తన కెరీర్‌లో ఒక్క రూపాయి లాభం చూపని వ్యక్తి ఎలా ఆదర్శం? అంటూ ఓ నెటిజన్ ప్రశ్నించాడు. దీనికి ఆయనే స్వయంగా బదులిచ్చారు. డెలాయిట్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నా ఆదర్శ్ సమలోప్పనన్ ఇటీవల లింక్డిన్ వేదికగా కునాల్ షా గురించి ఓ పోస్ట్ పెట్టారు. "2010లో ఫ్రీఛార్జ్‌కు కునాల్ సహ వ్యవస్థాపకుడిగా వ్యవహరించారు. 2015 నాటికి ఆ సంస్థ రూ.35 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రూ.269 కోట్ల నష్టం చవిచూసింది. స్నాప్‌డీల్ దాన్ని రూ.2800 కోట్లకు కొనుగోలు చేసింది. అక్కడకు రెండేళ్లకు రూ.370 కోట్లకు యాక్సిస్ బ్యాంక్ దాన్ని కొనుగోలు చేసింది. షా 2018లో క్రెడ్‌ను స్థాపించారు. ఏడేళ్లలో ఆ కంపెనీ సాధించిన ఆదాయం రూ.4,493 కోట్లు కాగా.. రూ.5215 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. తన 15 ఏళ్ల ఈ ప్రయాణంలో ఒక్క ఆర్థిక సంవత్సరం కూడా లాభదాయకతను నమోదు చేయని వ్యక్తి గురించి సెలబ్రేట్ చేసుకోవడం ఎందుకో?" అని ఆదర్శ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ తన దృష్టికి రావడంతో కునాల్ షా హుందాగా స్పందించారు. "మీరు చెప్పింది నిజమే. ఒక్క రూపాయి కూడా సొంత సొమ్మును ఖర్చు చేయకుండా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగిన వేలాది మంది విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవాలి. తమ జీవితాలను రిస్క్‌లో పెడుతూ ఆంత్రప్రెన్యూర్‌లుగా మారుతున్న వ్యక్తుల విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవాలి. మన జీవితంలోకి ఏఐ ప్రవేశించాక.. ఉద్యోగం చేయడం అనేది మరింత రిస్క్‌తో కూడుకున్న వ్యవహారంగా మారింది. అలాంటి ఈ రోజుల్లో ఉద్యోగాలు చేసే వారితో పాటు ఉద్యోగాలు కల్పించే వారూ ముఖ్యమే" అంటూ బదులిచ్చారు. ఈ పోస్ట్‌పై నెటిజన్లు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. ఈ చర్చలో కొందరు ఆదర్శ్ వాదనతో ఏకీభవించగా.. మరికొందరు మాత్రం కునాల్ షా వైపు నిలిచారు. ఒక్క రూపాయి కూడా లాభం చూపకుండా ఇన్వెస్టర్ల నమ్మకాన్ని ఎలా చూరగొంటారో అంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విజయానికి లాభదాయకత ఒక్కటే కొలమానం కాదు అంటూ మరికొందరు కామెంట్లు పెట్టారు. ఇలాంటి స్టార్టప్ ఆలోచనల నుంచే వాట్సప్, ఫేస్‌బుక్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఉద్భవించాయని ఆదర్శ్ గుర్తు చేశారు.

## మొబైల్ రీఛార్జీలపై మళ్లీ మోత




### 10-12శాతం పెరిగే అవకాశం

**దిల్లీ:** గతేడాదిలో రీఛార్జ్ ప్లాన్ ధరలను భారీగా పెంచిన మొబైల్ నెట్‌వర్క్ కంపెనీలు మరోసారి పెంపునకు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది చివరికి దేశీయ టెలికాం సంస్థలు మొబైల్ టారిఫ్‌లను 10-12 శాతం పెంచే అవకాశం ఉన్నట్లు ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్స్, మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు. రికార్డు స్థాయిలో యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు పెరగడం, 5జీ సదుపా యాల నేపథ్యంలో ఈ పెంపు ఉండొచ్చని చెబుతున్నారు. మే నెలలో దేశంలో మొబైల్ యాక్టివ్ యూజర్ల సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఆ ఒక్క నెలలోనే 74 లక్షల మంది కొత్తగా సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నారు. 29 నెలల్లో ఇదే గరిష్ఠం కావడం గమనార్హం. దీంతో మొత్తం యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య ఏకంగా 108 కోట్లకు చేరువైంది. ఆ నెలలో రిలయన్స్ జియోలో కొత్తగా 55 లక్షల మంది చేరగా.. ఎయిర్‌టెల్‌కు 13 లక్షల మంది కొత్త యూజర్లు వచ్చారు. యూజర్ల సంఖ్య పెరగడంతో టారిఫ్‌ల పెంపుపై టెలికాం సంస్థలు దృష్టిసారిం చినట్లు ఆర్థికసేవల సంస్థ జెఫెరీస్ వెల్లడించింది. గతేడాది జులైలో బేస్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు సగటున 11-23శాతం పెరిగిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది చివరికి మరో 10-12శాతం పెంచే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈసారి బేస్ ప్లాన్ల జోలికిపోకపోవచ్చని సమాచారం. మధ్య, ఉన్నతశ్రేణి ప్లాన్లలపై ఛార్జీలు పెంచే అవకాశాలు కన్పిస్తున్నాయి. అంతేగాక, డేటా వినియోగం, డేటా వేగం, డేటాను వినియోగించే నిర్దిష్ట సమయాల ఆధారంగా ఈ పెంపు ఉండొచ్చని తెలుస్తోంది. కొత్త రీఛార్జ్ ప్యాక్స్ డేటాలో భారీగా కోత పెట్టే అవకాశం కన్పిస్తోంది. డేటా ప్యాక్‌లను ప్రత్యేకంగా కొనుగోలు చేసేలా వీటిని రూపొందించనున్నట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మొబైల్ టారిఫ్‌లలో మార్పులు అవసరమని ఇప్పటికే ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఇండియా ఎగ్జిక్యూటివ్స్ అభిప్రాయం వ్యక్తంచేశారు. "ప్రస్తుత టారిఫ్‌లు యూజర్ అప్‌గ్రెడేషన్‌కు సరిపోవట్లేదు" అని ఎయిర్‌టెల్ ఎండీ గోపాల్ విట్టల్ ఇటీవల పేర్కొన్నారు.



## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. రిలయన్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించగా.. మీడియా, డిఫెన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,398.08 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,432.89) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,262.23- 83,516.82 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 9 పాయింట్ల లాభంతో 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 25,461 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 50,000 ఉద్యోగాలు

**దిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీలు) సుమారు 50,000 మందిని నియమించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. పెరుగుతున్న తమ వ్యాపారం, విస్తరణ అవసరాలకు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టనున్నాయి. తాజా ఉద్యోగాల్లో సుమారు 21,000 ఆఫీసర్ల విభాగంలో ఉండగా, మిగతావి క్లర్కులు, ఇతర సిబ్బంది ఉండనున్నారు. మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు నియామక ప్రక్రియలో ఉండగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఒక్కటే 20,000 మందిని నియమించుకునే అవకాశం ఉంది. 2025 మార్చి నాటికి ఈ బ్యాంకులో 2,36,226 మంది పని చేస్తున్నారు. ఇందులో 1,15,066 మంది ఆఫీసర్లుగా ఉన్నారు. 2024-25లో ఒక్కో పూర్తిస్థాయి ఉద్యోగిని నియమించుకోవడానికి సగటున రూ.40,440.59 ఖర్చయినట్లు తెలుస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) 5,500కు పైగా నియామకాలను ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోతోంది. 2025 మార్చి నాటికి ఈ బ్యాంకులో 1,02,746 మంది పని చేస్తున్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 4,000 మంది వరకు నియమించుకోనుంది. మిగతా బ్యాంకుల ఉద్యోగ నియామక వివరాలు తెలియాల్సి ఉంది.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



రొటీన్ పాత్రలు చేస్తే తనకే కాదు ప్రేక్షకులకు బోర్ కొడుతుందని, ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే తనకు ఇష్టమని చెబుతోంది కథానాయిక మాళవిక మనోజ్. సుహాస్‌తో కలిసి ఆమె నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామా'. రామ్ గోదల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తెలుగు తెరకు పరిచయమవుతున్న మాళవిక పంచుకున్న ఆసక్తికర విషయాలు..

"తమిళంలో నటించిన 'జో'లో నా అభినయం చూసి దర్శకుడు రామ్ 'ఓ భామ అయ్యో రామ' కోసం అడిగారు. కథ వినగానే నాకు ఎంతో నచ్చింది. చాలా డిఫరెంట్‌గా అనిపించింది. గతంలో నేను చేసిన సినిమాల్లో విలేజ్ సింపుల్ గర్ల్‌గా చేశాను. ఇందులో నా పాత్ర మోడ్రన్, హైపర్,

# రొటీన్ పాత్రలు చేస్తే ఏ ప్రేక్షకుడూ చూడడు

## - మాళవిక మనోజ్

యాటిట్యూడ్‌తో ఉంటుంది. నేను పోషించిన సత్యభామ పాత్ర నా నిజ జీవితానికి చాలా దూరంగా ఉంటుంది. తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను"

"నాకు స్విమ్మింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక భయపడుతూనే స్విమ్ చేశాను. నాకెప్పుడూ డిఫరెంట్‌గా ఛాలెంజ్ విసిరే పాత్రలు చేయాలని ఉంటుంది. రొటీన్ పాత్రలు చేస్తే నాకే కాదు ఆడియన్స్‌కు కూడా బోర్ కొడుతుంది. నన్ను నేను ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే నాకు ఇష్టం. నాలాగే సుహాస్ కూడా ఎంతో హార్డ్‌వర్క్ చేస్తాడు. సెట్‌లో కేవలం సినిమా విషయాలే మాట్లాడతాడు"

### సరికొత్త ఫీలింగ్ ఇచ్చే లవ్ సీన్స్..

"ఇప్పటికే చాలా సినిమాల్లో ప్రేమ సన్నివేశాలు చూసినా, ఇందులో ఫీల్ కొత్తగా ఉంటుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్ అవుతారు. ఇక నా కుటుంబం విషయానికొస్తే, సినిమా నేపథ్యం లేని ఫ్యామిలీ నాది. సినిమాల్లో నటించడం గర్వంగా ఉంది. కొత్త కథల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నా. నాకు సౌకర్యవంతంగా ఉండే సినిమాలు చేస్తున్నా. ఫలానా పాత్రకు నేను సరిపోతానని అనుకున్నప్పుడే ఒప్పుకొంటున్నాను. గ్లామరస్ రోల్స్.. చేయాలా వద్దా? అనే నిబంధన నాకు లేదు. నాకు నచ్చని పాత్రలు నేను చేయను" అని చెప్పుకొచ్చింది.

# చిరంజీవి సినిమాలో అతిథి పాత్ర..

## ఎలా ఉంటుందో చెప్పిన వెంకటేశ్



స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఈ లిస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. "మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటుంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్" అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి - చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.

# రిషబ్ బర్త్‌డే స్పెషల్..

## 'కాంతార చాప్టర్ 1' కొత్త పోస్టర్ షేర్..



కన్నడ నటుడు రిషభ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1'. గతంలో వచ్చిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషభ్ స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. నేడు రిషభ్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. "ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖాండానికి ప్రీక్వెల్‌గా ఇది రానుంది. ఈ గొప్ప చిత్రం వెనక ఉన్న మార్గదర్శక శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. పురాణానికి నాంది. హృదయాన్ని కదిలించే కథకు తిరిగి మరోసారి స్వాగతం" అంటూ పోస్టర్‌ను షేర్ చేసింది.

దీంతో ఈ సినిమా వాయిదా పడుతుందంటూ వస్తోన్న రూమర్స్‌కు చిత్రబృందం మరోసారి చెక్ పెట్టినట్లైంది. ఇక ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. 2022లో విడుదలైన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. 'కాంతార'కు ప్రీక్వెల్‌గా 'కాంతార: చాప్టర్ 1' రానుండడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషభ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో కఠిన శిక్షణ తీసుకున్నారు.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం




టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.

# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం




కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.



# ఆ విషయంలో చాలా బాధగా ఉంది..

## ఏడాదిన్నరగా ఇంటికి వెళ్లలేదు : రష్మిక

వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి రష్మిక. భాషతో సంబంధం లేకుండా స్టార్ హీరోల సరసన నటిస్తూ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. కెరీర్ పరంగా సక్సెస్ చూస్తున్న ఆమె.. కుటుంబాన్ని మిస్ అవుతున్నట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. వారాంతపు సెలవు కోసం ఏడుస్తానని అన్నారు. అలాగే తన చెల్లిని మిస్ అవుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఎంతో బాధగా ఉందన్నారు. మీ సెలవులను ఎలా ఎంజాయ్ చేస్తారు అనే ప్రశ్నకు రష్మిక సమాధానమిచ్చారు. "నా వారాంతపు సెలవు కోసం ఏడుస్తాను. నాకు చెల్లి ఉంది. ఆమె నాకంటే 16 సంవత్సరాలు చిన్నది. ఇప్పుడు తనకు 13 ఏళ్లు. నా కెరీర్ ప్రారంభించినప్పటినుంచి సుమారు ఎనిమిదేళ్లుగా ఆమెను నేను సరిగ్గా చూసుకోలేకపోతున్నాను. గతంతో పోలిస్తే ఇప్పుడు ఈ విషయంలో చాలా బాధగా ఉంది. అన్నిటికంటే బాధాకరమైన విషయం ఏంటంటే ఏడాదిన్నరగా నేను ఇంటికి వెళ్లలేదు. స్నేహితులను చూడలేదు. ఇంతకుముందు వాళ్లు ఎక్కడికైనా విహారయాత్రకు వెళ్తే నన్ను కూడా భాగం చేసుకునేవారు. నాకు సమయం ఉండడం లేదని ఇప్పుడు నాకు చెప్పడం కూడా మానేశారు" అని తెలిపారు. "మా అమ్మ నాకు ఎప్పుడూ ఒక విషయం చెప్పేది.. వృత్తి జీవితంలో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయాలని.. వ్యక్తిగత జీవితం బాగుండాలని కోరుకుంటే కెరీర్‌లో కొన్నింటిని త్యాగం చేయాలని చెప్పింది. కానీ, నేను రెండింటి కోసం కష్టపడుతున్నాను" అని రష్మిక చెప్పారు. తన సొంత ఊరును కూడా మిస్ అవుతున్నట్లు చెప్పారు. ఇక ఇటీవలే 'ఛావా','కుబేర'లతో హిట్‌లను సొంతం చేసుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'థామా' అనే హారర్ కామెడీలో నటిస్తున్నారు. దీనితో పాటు 'ది గర్ల్‌ఫ్రెండ్'తో సిద్ధమవుతున్నారు. తాజాగా 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ప్రభాస్ పక్కన మరోసారి తమన్నా



తమన్నా.. ఇప్పుడు వరుస ఐటెంసాంగ్‌లతో ఆడియన్స్‌లో జోష్ నింపుతున్నారు. జైలర్‌లో 'నువ్.. కావాలయ్యా' అంటూ రజనీకాంత్ సరసన స్టెప్‌లు వేశారు. తాజాగా 'ఆజ్‌కీ రాత్' అంటూ 'స్త్రీ 2'లో ఆడిపాడారు. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ స్టార్ హీరో పక్కన తమన్నా ఇప్పటికే మూడుసార్లు హీరోయిన్‌గా చేసిన విషయం తెలిసిందే. 'బాహుబలి' రెండు భాగాలతో పాటు 'రెబల్'లోనూ ప్రభాస్ - తమన్నా జంట ఆకట్టుకుంది. ఇప్పుడు వీరిద్దరి ఐటెం సాంగ్ అనేసరికి అందరిలో ఆసక్తి నెలకొంది. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రానున్న చిత్రం 'ది రాజాసాబ్'. హారర్ కామెడీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పుడీ చిత్రంలో తమన్నా ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పాట చిత్రీకరణ తేదీల కోసం తమన్నాతో చర్చలు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com